

వివరాలు మెయిన్‌లో

**బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 15 అక్టోబరు , 2025 | పేజీలు : 06

# మద్దతు ధర పొందాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నల్లగొండ(కనగల్):** రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.మంగళవారం ఆమె కనగల్ మండలం, దోరేపల్లి లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దొరేపల్లి కొనుగోలు కేంద్రానికి పెద్ద మొత్తంలో దాన్యం వచ్చేందుకు అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రానికి విశాలమైన స్థలాన్ని చూడాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు వారి కళ్ళంలోనే ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు, తరుగు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు.రైతులు అకాల వర్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్ష సూచన ఉన్నందున ప్రతిరోజు ధాన్యంపై టార్పాలిన్ లు కప్పి ఉంచాలని తెలిపారు.తగినంత తేమశాతం వచ్చిన తర్వాతనే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.నిర్వాహకులు ప్రతిరోజు తేమ శాతం వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే సీరియల్ నెంబర్ ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, తేమ ఎక్కువగా లేకుండా ధాన్యాన్ని కొనాలని నిర్వాహకులకు సూచించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తహసిల్దార్ పద్మ తదితరులు ఉన్నారు.



### అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/చిట్యాలః** వర్ష సూచనను దృష్టిలో ఉంచుకొని రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్తగా టార్పాలిన్‌లు కప్పి ఉంచాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. చిట్యాల మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం వేళలో ధాన్యాన్ని ఆరబెట్టాలని ఆమె రైతులకు సూచించారు. సరైన తేమ వచ్చిన తర్వాత స్థానిక శాసనసభ్యుల సారధ్యంలో ధాన్యం కొనుగోలు కొనుగోలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చినట్లైతే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందవచ్చని అన్నారు. ఇందుకు గాను రైతులు దాన్యం ఎక్కువ తేమ లేకుండా, 17 శాతం మించకుండా తాలు, తరుగు వంటివి లేకుండా ధాన్యాన్ని తూర్పార పట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావలని కలెక్టర్ సూచించారు. ఆమె వెంట రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్, ఆర్‌డిఓ అశోక్‌రెడ్డి, డిఎస్‌ఓ వెంకటేశ్, మార్కెటింగ్ ఏడి ఛాయా దేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నరా?

### కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలను మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్‌ను పరిశీలించి విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందిస్తున్నార అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ భోజన సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణిలకు, బాలింతలకు, పిల్లలకు ఏవిధంగా అందజేస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకొని, అంగన్‌వాడీ కేంద్రాలకు గర్భిణిలు, బాలింతలు, పిల్లలు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, త్వరితగతిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ఇంటి నిర్మాణానికి సంబంధించిన మేటిరియల్ సక్రమంగా అందుతుందా లేదా ఏవరైనా డబ్బులు అదనంగా అడుగుతున్నారా అనే విషయాలపై ఇండ్ల లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఎంపిడివో చండీరాణి,ఎంపివో సలీం, హౌసింగ్ ఏఈ కావ్యశ్రీ, పంచాయతీ సెక్రటరీలు మునావర్, సైదులు తదితరులు ఉన్నారు.



## నేడు ట్రిపుల్‌ఆర్ రైతులతో సిపిఐ జాతీయ నాయకుల భేటి

ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ మండల మున్సిపల్ కేంద్రంలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ప్రకారం భూములు కోల్పోతున్న రైతులతో సిపిఐ జాతీయ కార్యదర్శి మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి ఆయనతో పాటు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు ట్రిపుల్ ఆర్ రైతులతో భూములను పరిశీలించి రైతుల పక్షాన నిలబడడానికి వస్తున్నట్లు భూమిని కోల్పోతున్న రైతులు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డు చౌరస్తా దగ్గర చౌటుప్పల్, నారాయణపురం మండలంలోని భూ నిర్వాసితులు అధిక సంఖ్యలో ఉదయం 10 గంటలలోపు పాల్గొనాలని జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి తెలిపారు.

## గోడపత్రిక ఆవిష్కరణ



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : కనీస మద్ధతు ధరలు, పత్తి నాణ్యత ప్రమాణాలు, కాపస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించేందుకు ముద్రించిన గోడపత్రికను మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు కాపస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకోవడానికి అవగాహన కల్పించి, ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వ్యవసాయ శాఖ ఏఇఓ లు రైతులకు యాప్ నందు స్లాట్ బుక్ చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని కొనుగోలు కేంద్రాలకు సరిపడు ఎక్విప్మెంట్ సమకూర్చుకోవల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, డిఏఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ, మార్కెట్ కమిటి సహాయ కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దామోదర్ పాల్గొన్నారు.

## దళారులకు ధాన్యం అమ్మొద్దు



ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : రైతుల సంక్షేమం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం మండలం కాసరబాద గ్రామంలో ఏర్పాటు చేసిన రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దళారులకు ధాన్యం అమ్ముకొని రైతులు నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి ప్రకటించిన మద్ధతు ధర క్వింటాకు గ్రేడ్ ఏ ధాన్యానికి రూ.2,389, సాధారణ రకం ధాన్యానికి రూ.2,369 మద్ధతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, ఏపిఎం మైసయ్య, సిసి యాదగిరి, విజయభాను, నాయకులు పొలగాని సైదులు, సంకరమద్ది వెంకట్‌రెడ్డి, సరిత, వసంత, యల్లమ్మ, షార్థ, నాగమ్మ, చింతమళ్ళ రమేష్, తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**చివ్వేంలలో...** చివ్వెంల మండలంలోని వట్టిఖమ్మంపహాడ్, రోళ్ళబండ తండ, జగనాతండ, ఐలాపురం గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించారు.



## సిపిఆర్‌పై అవగాహన

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మంగళవారం స్థానిక పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా. ఉషా రాణి ఆధ్వర్యంలో సిపిఆర్‌పై అవగాహన కల్పించారు. సిపిఆర్ యొక్క ప్రదర్శన, దాని ప్రాముఖ్యత, సరైన పద్ధతులను డా. అబ్దుల్ జబ్బార్ కంటికి కట్టినట్లుగా వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వర్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్ రాణి, ఎంఎల్ హెచ్‌పిలు సువర్ణ, శీరిష, అనూష, స్వేత, హెల్త్ అసిస్టెంట్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై వ్యాసరచన పోటీలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల పరిధి లోని చింతకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎనిమిది, తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజుల వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థినిలు అనితకు ప్రథమ బహుమతి, సుప్రియకు ద్వితియ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యుక్త వయస్సు పిల్లలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాహారాలు ఏఏ పదార్థాలలో ఉంటాయో వివరించి, ఆకు కూరలు, కూరగాయలు, చిరుధాన్యాల ప్రాధాన్యత గురించి తెలియజేశారు. విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రతపై పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, దామోదర్‌రెడ్డి, లింగయ్య, వెంకటాచారి, గోపికృష్ణ, గీత, రవి, అంజిరెడ్డి, హేమలత, నవనీత, జానకమ్మ, అంగన్‌వాడీ టీచర్లు మణేమ్మ, భారతమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టపాసుల షాపుల వారు విధిగా రూల్స్ పాటించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** టపాసుల షాపుల వారు విధిగా ఎన్‌ఓసి సర్టిఫికెట్‌తో పాటు ట్రేడ్‌లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలో టపాసులు (క్రాకర్స్) అమ్మే వారు విధిగా మున్సిపాలిటి నుండి సర్టిఫికెట్లు తీసుకోవాలని సూచించారు. లేని యెడల మున్సిపల్ యాక్ట్ 2019, ట్రేడ్ లైసెన్స్ రూల్స్ ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. షాప్‌లు పెట్టుకునే వారు దరఖాస్తుతో పాటు యజమాని ఆధార్‌కార్డును సమర్పించాలన్నారు.

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేదల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన పథకంపై స్తానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా రిసోర్స్ పర్సన్స్‌తో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన పథకాన్ని పట్టణంలోని ప్రతి ఒక్కరితో మెప్మా రిసోర్స్ పర్సన్‌లు ఎన్‌రోల్ చేయించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రీమియం రూ.20 చెల్లించాలని, ఈ పథకానికి 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు గల వారు అర్హులని అన్నారు. ప్రమాదవశాత్తు క్షతగాత్రులైనా వారికి, మృతిచెందిన కుటుంబాలకు ఈ



పథకం అండగా ఉంటుందన్నారు. జూన్ 1 నుంచి మే 31 వరకు ఈ బీమా కవర్ అందుబాటులో ఉంటుందన్నారు. మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, యూనియన్ బ్యాంక్ అధికారి నవీన్, మెప్మా టీఎంసీ బక్కయ్య, కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం మండల న్యాయసేవా అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లీనిక్‌ను సందర్శించి ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్‌రెడ్డి, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలంలు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వారు బాలికల చట్టాలు, విద్యా, వైద్యం, సమాన హక్కుల, లింగ వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించార. అనంతరం విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించి చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్‌లు రాఘవేందర్, వెంకట్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**ప్రజాపక్షం/వేములపల్లి:** మండల కేంద్రంలోని శెట్టిపాలెం వై జంక్షన్ వద్ద ఆదిత్య స్కూల్ వ్యానును లారీ ఢీ కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. మిర్యాలగూడ నుండి ఆదిత్య స్కూల్ వ్యాను మంగళవారం శెట్టిపాలెంలో విద్యార్థులను తీసుకురావడానికి వెళ్తుండగా వై జంక్షన్ ను దాటుతుండగా మిర్యాలగూడ వైపు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో స్కూల్ వ్యాన్ డ్రైవర్ ఇరుక్కు పోయాడు స్థానికులు చొరవ తీసుకొని స్కూల్ వ్యాన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటికి తీసేందుకు చాలా కష్టపడ్డారు ఎట్టకేలకు స్కూల్ వ్యాన్ డ్రైవర్ ను బయటికి తీశారు.వారిని 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతి వేగం నిర్లక్ష్యం తోనే ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. స్కూల్ బస్సులు నడిపే డ్రైవర్లకు అర్హత లేకపోయినా ఈ బాధ్యతలు అప్ప



గించడం యజమాన్య వైఫల్యమే అని అన్నారు, వ్యాన్ లో పిల్లలు ఉండి ఉంటే పరిస్థితి చాలా విషమంగా ఉండేదని ఊపిరి పీల్చుకున్నారు. మద్యం మత్తు వదలక నిద్ర లేక సెల్ ఫోన్ వాడుతూ బస్సు నడపడం తో ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని స్థానికులు అన్నారు. ఇలాంటి బాధ్యత లేని చాలామంది డ్రైవర్ల పై స్కూల్ యాజమాన్యలపై అధికారులు చర్యతీసుకోవాలని అన్నారు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు దర్యాప్తు చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోసోమవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం 13.10.2025న, రాత్రి 10:00 నుండి 10:30 గంటల సమయంలో, చిర్రగూడూరు గ్రామ శివార్లలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ సమీపంలో జాతీయ రహదారిపై అనంతారం బ్రిడ్జ్ ముందు రోడ్డు ప్రమాదం జరిగింది. డయల్ 100 ద్వారా సమాచారం అందగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడికి చేరుకునేసరికి, సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం, కొత్తగూడెం గ్రామానికి చెందిన కుంబం రాజు, S/o రామ్మూర్తి, 29 సంవత్సరాల వయస్సు కారు డ్రైవర్, అనే వ్యక్తి తన టీవీఎస్ రైడర్ (TG 29 7335) తో పాటు రోడ్డుపై పడిపోయినట్లు గుర్తించారు. బాధితుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి జేబులో దొరికిన మొబైల్ ఫోన్ ద్వారా అతని తల్లిదండ్రులకు సమాచారం అందించడం జరిగింది. తదుపరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో మృతుడు భువనగిరిలో తన స్నేహితుడి అంత్యక్రియలకు హాజరై, తన స్వగ్రామానికి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగి, మరణించాడని తేలింది. మృతునికి ఒక కుమారుడు (6) ఒక కుమార్తె (3) సంతానంగా కలరు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.



## దేవుని కృపతో ప్రజలు సుఖంగా జీవించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దేవుని కృపతో విశ్వ మానవజాతి సుఖసంతోషాలతో జీవించాలని తెలంగాణ పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు, ఫెయిత్ బంజారా ఆశ్రమ వ్యవస్థాపకులు, పాస్టర్, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ అన్నారు. మంగళవారం పాస్టర్స్ డే సందర్భంగా ఆయనను పాస్టర్స్ చిన్నారుల మధ్య హన్యానాయక్ రమాబాయి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవలో భాగంగా క్రీస్తు ప్రవచనాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరిలో శాంతి, అహింసలు చైతన్యం తీసుకురావాలన్నారు. దేవుని దయతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రమాబాయి, సుధారాణి, పాస్టర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో బిసిల రాస్తారోకో



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ మంగళవారం పట్టణంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్‌గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్‌లు మాట్లాడుతూ బీసీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికి మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. తమకు దక్కాల్సిన రిజర్వేషన్ల కోసం బీసీలు పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో పోలగాని వెంకటేష్, జట్కా నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి గంగాధర్, పట్టేటి రమేష్, వీరస్వామి, శంకర్, శ్యామ్, సురేష్, ఉపేందర్, నవీన్ పాల్గొన్నారు.

## శ్రీరాంసాగర్ 2వ దశకు భీమిరెడ్డి పేరు పెట్టాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** శ్రీరాంసాగర్ రెండవ దశకు మాజీ పార్లమెంట్ సభ్యులు, కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి పేరును ఇతర దేనికి పెట్టిన మాకు అభ్యంతరం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన జిల్లా ప్రజాసంఘాల బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సాధన కోసం భీమిరెడ్డి నర్సింహారెడ్డి విశేష కృషి చేశారన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సిపిఎం, వామపక్షాలు దశాబ్దాలుగా పోరాటం చేశాయన్నారు. ఎంతో పోరాట చరిత్ర కలిగిన శ్రీరాంసాగర్ రెండవ దశకు ఆర్‌డిఆర్ పేరు పెట్టడాన్ని జిల్లా ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, వెల్పుల వెంకన్న, ధనియాకుల శ్రీకాంత్, జె నరసింహారావు, మద్దెల జ్యోతి, ఎం రాంబాబు, మడ్డి అంజిబాబు, షేక్ జహంగీర్, నర్సయ్య పాల్గొన్నారు.



## 19న పది విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని ఎన్.ఎస్.ఆర్ కళాశాలలో ఈనెల 19న క్రీనిధి ఫౌండేషన్ వారు పది విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు వడ్డే రాజేష్, మనోహర్‌రెడ్డి, వేణుగోపారావులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. టెస్ట్‌లో పాల్గొను విద్యార్థులు తమ పేర్ల నమోదుకు 9515600346, 9515 6002 348 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## సెంట్రల్ లైటింగ్‌తో మెరుగైన సాధన



**ప్రజాపక్షం/కోదాడ** :షటిల్ క్రీడాకారులు సెంట్రల్ లైటింగ్ సిస్టంతో మెరుగైన సాధన సాధ్యమని కోదాడ ఎల్డర్స్ రిక్రియేషన్ సోసైటీ అధ్యక్షులు ఏటుకూరి రామారావు, డా॥ జాస్తీ సుబ్బారావులు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఇండోర్‌స్టేడియంలో మూడున్నార లక్షల రుపాయాలతో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను వారు ప్రారంభించి మాట్లాడారు. ఆధునిక వసతులను సద్వినియోగం చేసుకుని క్రీడాకారు రాష్ట్ర, జాతీయ, అంతర్జతీయ వేదికలపై రాణించి కోదాడ పట్టణానికి పేరుతేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు ఆవుల రామారావు, రామినేని శ్రీనివాసరావు, తోట రంగారావు, సురేష్‌రెడ్డి, శ్రీధర్ క్రీడాకారుల పాల్గొన్నారు.

## చేప చర్మంతో బర్రెదూడకు గ్రాఫ్టింగ్ వైద్యం

**ప్రజాపక్షం/కోదాడ:**ప్రమాదంలో గాయపడిన బర్రె దూడకు చేప చర్మంతో గ్రాఫ్టింగ్ వైద్యం చేసిన సంఘటన మంగళవారం కోదాడ పట్టణ ప్రాంతీయ పశువైద్యశాలలో చోటు చేసుకుంది. వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ పి.పెంటయ్య తెలిపిన వివరాల ప్రకారం పట్టణ సంత బజార్‌లో పశువుల వ్యాపారి చిన్నదూడ సమీపంలో నిలిచిన ఆటోకు కట్టి ఇంటిలోకి వెళ్లనాడు. అదే సమయంలో ఆటో యాజమాని చూసుకోకుండా ఆటోను నడపడంతో రోడ్డుపై పడి దూడ కాలువిరిగి, కాలు చర్మం పూర్తిగా లేచిపోయింది. వైద్యం కోసం ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా స్ధానిక అసిస్టెంట్ డైర్టెర్ పాంప్లెట్ చేప చర్మం సేకరించి వివిధ దశలలో దానిని శుభ్రపరచి తరువాత దానిని దూడకు చికిత్సతో అమర్చారు. బర్రె రోజు 10వేల రుపాయల పాలు ఇస్తుందని ఈ దూడ చనిపోతే బర్రె పాలు ఇవ్వకపోయేదని తాను నష్టపోయేవాడినాని డాక్టర్ వైద్యంతో దూడ బతికి నన్ను బతికించిదని యజమాని ఆనందం వ్యక్తం చేశారు. ఈ చికిత్సలో స్ధానిక వైద్యులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.




# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**ప్రజాపక్షం/చౌటుప్పల్** : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులు దివిస్ పరిశ్రమ అందించే సహకారంతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జీ.వెంకట్రామిరెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల పరిధిలోని ప్రభుత్వ మరియు మోడల్ స్కూల్‌తో పాటు మున్సిపల్ కేంద్రంలోని గురుకుల మోడల్ స్కూల్‌లలో మంగళవారం దివిస్ పరిశ్రమ సహకారంతో సుమారు 60 పాఠశాలలో 7630 మంది విద్యార్థులకు రూ.76,18,834ల అంచనా వ్యవయంతో ఏర్పాటు చేసిన ఉచిత నోట్ బుక్స్, బ్యాగ్‌లను మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి గురువారావు, చేతుల మీదుగా పంపిణీ చేసి మాట్లాడారు.దివిస్ పరిశ్రమ విద్యార్థుల భవిష్యత్‌కు అందించే సేవలు గర్వకారణం అని కొనియాడారు. ప్రతి సంవత్సరం విద్యార్థులకు దివిస్ పరిశ్రమ యాజమాన్యం నోట్ బుక్స్, బ్యాగ్స్ ఉచితంగా




పంపిణీ చేయడం వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టి విద్యార్థుల భవిష్యత్తుకు దివి సహకారం ఎల్లప్పుడూ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివిస్ పరిశ్రమ అధికారులు బి.కిషోర్ కుమార్ చౌదరి, గోపి, సాయికృష్ణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బిసి బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలి




**ప్రజాపక్షం/చిట్యాలః** కేంద్ర ప్రభుత్వం వెంటనే 42 శాతం రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలని రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం జరిగిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై స్టే రావడం బలహీన వర్గాలను నిరాశ పరిచిందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్నా రజక వృత్తిదారులు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా తీవ్రంగా వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ప్రత్యేక ఆర్డినెన్స్ గవర్నర్‌కు పంపి మూడు నెలలు గడిచినా సంతకం చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. బిసి బిల్లుకు బిజెపి అడ్డుపడుతుందని దీనిపై గ్రామాలలోని బిసి వర్గాలు తీవ్రంగా స్పందించాలని ఆశయ్య కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పైళ్ళ ఆశయ్య, చెరుకు పెద్దులు, ఐతరాజు నర్సింహ్మా, అక్కెనపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, అమరోజు రాములు, పాలమాకుల అర్జున్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ః** యువత మాదకద్రవ్యాలకు,ఆన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉంటూ కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,క్రికెట్ వంటి క్రీడలు ఆడటంతోని మంచి క్రీడాకారులుగా గుర్తింపురావడంతో పాటు యువతకు ఉజ్వలమైన భవిష్యత్తు కూడా ఉంటుందని హుజూర్‌నగర్ సీఐ జి.చరమంద రాజు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఎన్‌ఎస్‌పి క్యాంపు ఆవరణలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14,అండర్17 బాల బాలికల కబడ్డీ పోటీలను సూర్యాపేట జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి ఎమ్. కిరణ్‌కుమార్‌తో కలిసి సీఐ ప్రారంభించారు. హోరాహోరీగా జరిగిన ఈ క్రీడా పోటీలలో అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతిని నల్లగొండ జిల్లా,ద్వితీయ బహుమతి సూర్యాపేట జిల్లా, అండర్14 విభాగంలో ప్రథమ బహుమతి నల్లగొండ జిల్లా ,ద్వితీయ బహుమతి సూర్యాపేట జిల్లా లు దక్కించుకున్నాయి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు




ఎంపిక చేయడం జరిగింది. వీరిలో ఎంపికైన అండర్ 14 బాల, బాలికల జట్లు ఈ నెల 16వతేధీ నుండి 18వ తేధీ లలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు లో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. అలాగే అండర్ 17 బాల,బాలికల జట్లకు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. మండల విద్యాధికారి సైదానాయక్,మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్‌చైర్మన్ కోతి సంపత్ రెడ్డి,వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు సుధాకర్ రెడ్డి,పోతురాజు రమేష్,వెంకటరత్నం పాల్గొన్నారు.

# 18న తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీ రిజర్వేషన్ల నిలుపుదలను నిరసిస్తూ ఈనెల 18న చేపట్టనున్న తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంఘాలు పిలుపునిచ్చాయి. మంగళశారం పట్టణంలో



తెలంగాణ బంద్ గోడపత్రికను వారు ఆవిష్కరించారు. అనంతరం మిర్యాలగూడ డివిజన్ బీసీ సంఘం జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ ఛైర్మన్‌గా గుండెబోయిన నాగేశ్వర్ రావు, బీసీ యువజన విద్యార్థి సంఘం ఛైర్మన్‌గా గాదగోని మహేష్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కోకన్వీనర్లు దాసరాజు జయరాజు, ఈశ్వరాచారి, రాజు, బంటు వెంకటేశ్వర్లు, మురళీయాదవ్, దుర్గయ్య, గౌరవ సలహాదారులు నాగేందర్, రామకృష్ణ, శేఖర్, బంటు సైదులు, శ్రీను, మహిళా అధక్షురాలు జయమ్మ, సావిత్రి, బీసీ విద్యార్థి సంఘం నాయకులు సురేష్‌యాదవ్, అశోక్‌చారి, శరత్, నాయకులు కృష్ణ, అనిల్, జ్యోతి, రమేష్, రాజు, నరేందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని టిజి రెడ్కో నల్లగొండ జిల్లా మేనేజర్ బి సంతోష్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సౌర విద్యుత్ యొక్క ప్రాముఖ్యత ఉద్దేశించి విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ న్యూ రెన్యూవబుల్ ఎనర్జీ (ఎంఎన్‌ఆర్‌ఇ) భారతదేశ ప్రభుత్వ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ఈ పథకం కింద సొంత గృహం కలిగి అర్హత కలిగిన రూఫ్ టాప్ స్థలం ఉన్న అన్ని గృహ వినియోగదారులు, వ్యక్తిగత ఇండ్లు, అపార్టుమెంట్‌లు, గ్రూపు హౌసింగ్ సొసైటీలు ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ రాయితీతో పాటు తక్కువ వడ్డీకే బ్యాంక్ ఋణాలు అందుతున్నట్లు వివరించారు. ఈ పథకం కోసం వినియోగదారులు www.pmsuryaghar.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వివిధ సెంటర్లలో బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సమయపాలన పాటించాలి



**ప్రజాపక్షం/నూతనకల్** : ఆరోగ్య సిబ్బంది అందరూ తప్పక సమయపాలన పాటించాలని డిఎంహెచ్‌ఓ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న అన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించి అనంతరం రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వస్తున్న రోగులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి వారికి కావల్సిన వైద్య సదుపాయాలను సిబ్బంది అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించినప్పుడే ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు సరైన ఆరోగ్య సేవలు అందించబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి లిఖిత్, సిహెచ్‌ఓ చరణ్ నాయక్, హెచ్‌ఎస్ చిన్ని, హెచ్‌ఎస్ ప్రియాంక, ఎన్‌ఓ శిరీష, ఎంఎల్‌హెచ్‌పిలు దీపిక, మనీషా, సుమాంజలి, ఫార్మాసిస్ట్ అనూహ్య, ఎల్‌టి ఉషారాణి, హెచ్‌ఏ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన

**ప్రజాపక్షం/చిట్యాలః** అకస్మాత్తుగా గుండె నొప్పిన బారిన పడ్డవారు మరణం బారిన పడకుండా చర్యలు తీసుకునే సిపిఆర్ పద్ధతిపై మండల వైద్య బృందం మంగళవారం నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుండెపోటు, విద్యుత్ షాక్, నీటిలో మునిగిపోయిన సందర్భాలలో ప్రమాద బారిన పడిన వారి ప్రాణాలను రక్షించేందుకు ప్రతి ఒక్కరు సిపిఆర్ వైద్యంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గుండెతో పాటు ఊపిరితిత్తులు శ్వాస తీసుకోని పరిస్థితి ఉన్నపుడు ఈ పద్ధతిని చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్య సిబ్బంది, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల సిబ్బంది బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నమ్ముల ఆనందకుమార్, షమీమున్నీసాబేగం, ఎస్ జ్యోతి, రమాదేవి, జుబేదా, ధనలక్ష్మి, ఆసియా, మౌనిక, మాధవి, లింగస్వామి, సంపూర్ణ, స్వాతి తదితరులు పాల్గొన్నారు.





## పకడ్బందీగా నాఖాబంది

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలంలో నాఖాబందిని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు మండల ఎస్ఐ నాగ రాజు అన్నారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు వాహనాలను తనిఖీ చేస్తు న్నట్లు చెప్పారు. అక్రమ రవాణా, అనుమానితుల కద లికలు, రౌడీషీటర్స్ కదలికలు, గంజాయి రవాణా, అంతర్ రాష్ట్ర, జిల్లాల నేరస్తుల కదలికలను గుర్తించి వాటిని అదుపు చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా మండలంలోని బిక్కుమళ్ళ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించారు.

## ఈనెల 15న నిరసన

**ప్రజాపక్షం/చింతలపాలెం :** బీసీలకు 42శాతం రిజ ర్వేషన్ల పై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈనెల 15న మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి సిహెచ్ రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ సెంటర్‌లో జరిగే ఈ నిరసన కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజాసంఘాల నాయకులు, బిసి సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు. అలాగే బిసి సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఈనెల 18న తలపెట్టిన బంద్‌కు కూడా ప్రజలకు సహ కరించాలన్నారు.

## కాపస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/చింతలపాలెం :** కనీస మద్దతు ధరలు, పత్తి నాణ్యత ప్రమాణాలు, కాపస్ కిసాన్ యాప్ పై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఏఇఓ పి భవన్ అన్నారు. మంగళవారం మండలంలోని కిష్టాపురం, చింత్రియాల, నక్కలగూడెం గ్రామ రైతులకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన కాపస్ కిసాన్ యాప్‌పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ భూమిలో పండించిన పత్తిని సిసిఐకి అమ్ముకునేందుకు ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాల న్నారు. ఈ యాప్ మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకోవల్సి ఉంటుందన్నారు. రైతులు, కౌలు రైతులు తమ వివరా లను అందులో పూర్తిగా నమోదు చేసుకోవాలన్నారు. పత్తిని అమ్మేటప్పుడు పాటించాల్సిన ఎఫ్ఏక్యూ పారా మీటర్స్ గురించి కూడా అవగాహన కల్గి ఉండాలని దానికి సంబంధించి రైతులకు వివరించారు.

## యువతి కనబడుటలేదు



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్ల గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బుస్సు రేణుక(24) ఈ నెల 4వ తేదీ నుండి కనబడుట లేదని ఆమె తండ్రి యాదయ్య మంగళ వారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంఎస్‌సి పూర్తి చేసిన రేణుక ఇంటి వద్ద ఉండి పరీక్ష పోటీలకు సన్నద్ధం అవుతుంది. ఈ క్రమంలో బయటికి వెళ్ళిన యువతి ఈ రోజు వరకు జాడ తెలియలేదని, సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడిందని, బంధువులు, మిత్రుల దగ్గర కూడా ఆచూకి దొరకలేదని యాదయ్య ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే : ఎస్‌పి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** విధి నిర్వహ ణలో ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు లను స్మరించుకుంటూ అక్టోబర్ 21న పోలీస్ అమర వీరుల దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే జరుపుకుంటున్నా మని జిల్లా ఎస్‌పి కె నరసింహ తెలిపారు. మంగళ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. యువత, విద్యార్థులు భాగమై అమరుల పోలీసులకు నివాళి ఘటించాలని కోరారు. పోలీస్ విధులు, టెక్నాలజీ ఉపయోగంపై పోలీస్ ఓపెన్ హౌజ్ కార్యక్రమం నిర్వహించడం, అత్యవసర సమయంలో బాధితు లకు అందించడానికి రక్తదాన శిబిరం నిర్వహించి రక్తం సేకరిస్తామన్నారు. అమరవీరుల కుటుంబాల సందర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వ హిస్తారన్నారు. అమర పోలీసులకు స్మరిస్తూ క్యాండిల్ ర్యాలీ, సైకిల్ ర్యాలీ నిర్వహిస్తాం, పోలీసు ప్రతిభ తెలిపే లఘు చిత్రాల పోటీలు, ఫోటోగ్రఫీ పోటీలు ఉంటాయన్నారు. సినిమా థియేటర్లలో పోలీసు ప్రతిభను తెలిపే చిత్రాల ప్రదర్శన ఉంటుం దని చెప్పారు. డ్రగ్స్ నివారణలో పోలీసు పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగ లరు అనే అంశంపై ఆన్‌లైన్ నందు 500 వాక్యాల్లో పై వ్యాసం ఉంటుందని, ఈ వ్యాస రచన పోటీలో పాల్గొనవలసినదిగా కోరుతున్నామని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ విభాగాల్లో ఎంపిక చేసిన ఉత్తమ మూడు వ్యాసాలకు బహుమతి ప్రధానం చేస్తామని, ఆ వ్యాసాలను సంబంధిత జిల్లా పోలీసు అధికారిక సోషల్ మీడియా పేజీలలో పోస్ట్ చేయడం జరుగు తుందని వివరించారు. జిల్లా స్థాయిలో మూడు వ్యాసాలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. వ్యాసం పేజీ మీద రాసి జెపిజి లేదా పిడిఎఫ్ ఫార్మాట్లో https://forms.gle/jaWLdt2yhNrMpe3eA కు పంపాలన్నారు. లఘు చిత్రాలు, ఫోటోల పోటీలు పోలీసు త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తక్కువ నిడివి గల షార్ట్ ఫిల్మ్స్, రీసెంట్ ఫోటోలు, ఆర్టికల్‌లపై కాంపిటేషన్ నిర్వహి స్తున్నట్లు చెప్పారు. ఆసక్తి గల వారి వద్ద ఉన్న షార్ట్‌ఫి లిమ్స్, పోలీసు ప్రతిభ తెలిపే రీసెంట్ ఫోటోస్, న్యూస్ ఆర్టికల్స్‌ను జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు ప్రజా సంబంధాల అధికారికి ఈనెల 23వ తేదీలోగా అందించాలని ఇతర వివరాలకు 7013923377ను సంప్రదించాలని సూచించారు. పోలీసు సిబ్బందికి రెండు విభాగాల్లో వ్యాసరచన పోటీలు ఉంటాయి మొదటి విభాగంలో హోంగార్డు నుండి ఏఎస్ఐ వరకు పని ప్రదేశంలో లింగ వివక్షత అంశం, రెండో విభాగము ఎస్ఐ ఆపై స్థాయి అధి కారి నేలస్థాయి పోలీసు వ్యవస్థను బలోపేతం చేయ డమే అనే అంశాలపై వ్యాసరచన పోటీ ఉంటుందని తెలిపారు.

## డిసిసి పదవి ఎస్‌సి,బిసిలకు కేటాయించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో అనేక శతా బ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ఎస్‌సి,బిసిలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని కేటా యించాలని ఎస్‌సి,ఎస్‌టి,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఏర్పుల శ్రవణ్ కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని గౌరవ ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ఎఐసిసి అబ్జర్వర్ బసవరాజన్ మహంతిని మర్యాద పూర్వకంగా కలసి జిల్లాలో అనేక శతాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎస్‌సి,బిసిలకు సరియైన ప్రాతి నిధ్యం ఇవ్వడం లేదని, ఎంఎల్‌ఎ,ఎంపి టికెట్స్ కేటాయించలేదని తెలిపారు.కేవలం రెడ్డి సామాజిక వర్గానికి మాత్రమే మంత్రిపదవులు ఇస్తు తమ సామా జిక అన్యాయానికి గురిచేయుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా రోజులుగా ఉత్కంఠంగా ఎదు రుచూస్తున్న కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్ష పదవిని ఓబీసీలకు బలమైన నాయకునిగా కార్యకర్త నుంచి రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వరకు పనిచేస్తున్న యూనివర్సిటీ నేపథ్యంలో ఉన్నటువంటి తెలంగాణ కోసం జైల్లో సైతం తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషినటువంటి ఓయూ జేఏసీ చైర్మన్ పున్న కైలాష్ నేతకు ఇవ్వాలని లేదా ఎస్‌సిలలో వంగూరి లక్ష్మయ్యకు కి కేటాయించాలని కోరారు.దనికి సానుకూలంగా స్పందిస్తూ కచ్చితంగా వారు మా యొక్క విన్నపాన్ని పరిగణలో తీసుకొని రాష్ట్ర నాయ కత్వం దేశ నాయకులతో చర్చిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫయాజ్ ఉస్మాన్,నరేష్ నాయక్,శంకర్,నగేష్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** మారుతున్న కాలా నుగుణంగా ఫోటోగ్రాఫర్లు టెక్నాలజీని అందిపుచ్చు కోవాలని సోనీ కంపెనీ ప్రతినిధులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక జగ దేవపూర్ ఎక్స్ రోడ్‌లో గల చాణుక్య హోటల్‌లో హైద రాబాద్ సోనీ కంపెనీ వారి ఆధ్వర్యంలో మంగళ వారం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమక్షంలో జిల్లాలోని 17 మండలాల ఫోటో, వీడియో గ్రాఫర్లకు సోనీ కంపెనీ వారిచే నూతన టెక్నాలజీని తెలుసుకో నుటకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న ఫోటోగ్రాఫ ర్లకు రాష్ట్ర కమిటీ నేతృత్వంలో ప్రతి మనిషికి రూ.12,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజే శారు. అనంతరం జిల్లా కమిటీ సమక్షంలో రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా సోనీ కంపెనీ వారి (వర్క్ షాప్) సందస్సు నిర్వహించిన సభ్యులను శాలువా లతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. అలాగే ప్రతి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో మెమొంటో ళ్ళతో అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ కోశాధికారి భీమడి మాధవరెడ్డి, రాష్ట్ర నాయకులు యమల రెడ్డి, చిలువేరు ప్రవీణ్, యెషాల శారద, జిల్లా అధ్యక్షులు భోగ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా హరి రెడ్డి, జిల్లా కోశాధికారి తునికి దశరథ, జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్, జిల్లా గౌరవ సలహాదారులు వల్లంశెట్టి సతీష్, భువన గిరి మండల ప్రధాన కార్యదర్శి కోయ నర్సింగరావు, కోశాధికారి నాగు నరేష్ తోపాటు మిగతా 16 మండ లాల పిఎస్టీలు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సభ్యులు తదితరులు పాల్గొని సోనీ కంపెనీ వారు నిర్వహించిన వర్క్ షాప్‌ను తిలకించారు.




## కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/నూతనకల్ :** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదంటూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన బాకీ కార్డులను ఆ పార్టీ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ సాధ్యం కానీ హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెప్పాలన్నారు. ఓటు కోసం వచ్చే వారిని హామీలు ఏమ య్యాయో నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, నాయకులు చూడి లింగారెడ్డి, గాదుదుల రజిత లింగరాజు యాదవ్, జక్కి పర మేష్, కప్పల రామ్మూర్తి, వస్త్రం నాయక్ పాల్గొన్నారు.

## బాలకిషన్ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కాంగ్రెస్ జిల్లా నాయకుడు పూస బాల కిషన్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశ్వరస్వామి ఆల యంలో పూజ నిర్వహించి అక్కడి నుంచి ర్యాలీగా చిట్యాల రోడ్డు లోని గరిక సత్యనారాయణ ఫంక్షన్‌హాల్‌లో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై కేక్ కట చేసి శుభకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కాపాస్ కిసాన్ యాప్‌లో పత్తి పంట స్లాట్ బుక్ చేసుకోవాలి

**ప్రజాపక్షం/మునుగోడు:** పత్తి పంట పండించే ప్రతి రైతు కపాస్ కిసాను యాప్ ను డౌన్‌లోడ్ చేసుకొని పత్తి అమ్మేందుకు స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం పులిపలుపుల గ్రామంలో ఎన్ఎంఈఓ పథకంలో భాగంగా 100 శాతం సబ్సిడీపై వేరుశెనగ విత్తనాలను శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వము అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు తప్పనిసరిగా సాగు చేయాలని తెలిపారు.కిసాన్ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత పత్తి మిల్లుకు తీసుకొని పోయేముందు స్లాట్ బుక్ తనిఖీ చేసుకొని పత్తి తీసుకొని పోవాలని సూచించారు.కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నాణ్యతా ప్రమాణాలను పాటించినట్లయితే పత్తి కి మంచి మద్దతు ధర పొందవచ్చని అన్నారు.8 శాతం తేమ ఉంటే 8110 రూపాయలు ఒక క్వింటాలుకు 9 శాతం ఉంటే 8028 రూ 10 శాతం ఉంటే 7947 రూ 11 శాతం ఉంటే 7866 రూ 12శాతం ఉంటే 7785 రూ ఒక క్వింటాలుకు పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి వేణుగోపాల్,వ్యవసాయ అధికారి పద్మజ, మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు మాధగొని నరసింహ,వహీద్, యాదగిరి,నిఖిల్,వెంకటేష్ చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.





## సర్పంచ్ మేనిఫెస్టో అమలు

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఊర్లో ఉంటూ ఊరికి మంచి చేయాలనే ఆలోచనతో నేను ప్రజల మధ్యనే ఉంటానని నిరూపించడానికి సర్పంచ్ అభ్యర్థి సొంత మ్యానిపేస్టో విడుదల చేశారు.మేనిఫెస్టోలో భాగంగా వృద్ధులకు వితంతులకు దివ్యాంగులకు ప్రతినెల 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు ఇస్తానని శెట్టిపాలెం సర్పంచ్ అభ్యర్థి నారా బత్తుల అనంత చారి తన సొంత మేనిఫెస్టోను విడుదల చేశారు.అందులో భాగంగానే మంగళవారం శెట్టి పాలెం గ్రామస్థురాలు లక్ష్మమ్మకి 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు.

## నేడు గాలికుంటు నివారణ టీకాలు

**ప్రజాపక్షం/నల్లగొండ(శాలిగౌరారం):** ఈనెల 15 నుండి నవంబర్15 వరకు నెల రోజులపాటు శాలిగౌరారం మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ బి.శరణ్య తెలిపారు. మంగళవారం ఆమె పేర్కొంటూ ఈనెల 15 నుండి శాలిగౌరారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జరుగుతుందని రైతులు,పశు పోషకులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మర్రిగూడ ఎస్ఐ అక్రమ కేసులు పెట్టాడంటూ జిల్లా ఎస్పికి ఫిర్యాదు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల ఎస్ఐ తమపై అక్రమంగా కేసులు నమోదు చేశారంటూ స్టేషన్ పరిధిలోని దామెర భీమనపల్లి గ్రామ యువకులు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ కి మంగళవారం నాడు ఫిర్యాదు చేశారు వారు ఫిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పలు వివరాలు వెల్లడించారు దసరా మరుసటి రోజు తాము గ్రామంలో ప్రశాంతంగా హిందువులు అంత కలిసి దుర్గామాత విగ్రహం ఊరేగిస్తున్నామని ఆ సమయంలో అక్కడికి ఎస్ఐ కృష్ణారెడ్డి తమ కానిస్టేబుల్ తీసుకొని ఊరేగింపుకు వచ్చారని ఫిర్యాదుల పేర్కొన్నారు ఎస్ఐ సౌండ్ బక్స్‌లు విషయంపై వాగ్వివాదం చేశారని చెప్పారు. తాము గ్రామంలో ఉండకుండా ఉద్దేశపూర్వకంగా రిమాండ్ చేసి జైలుకుపంపిస్తా ,రౌడీషీట్ ఓపెన్ చేస్తా అంటు అక్రమంగా కేసులు పెట్టి , బైండోవర్ చేసి తమ జీవితాలను నాశనం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

## డిసిసి అధ్యక్ష పదవి ఎస్‌సిలకి ఇవ్వాలి

**ప్రజాపక్షం/నందికొండ:** నల్గొండ డిసిసి అధ్యక్ష పదవిని ఎస్‌సిసామాజిక వర్గానికి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్‌సి సెల్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మంగళవారం ఏఐసీసీ అబ్జర్వర్ మహంతి బిస్వాల్ ని కలిసి ఈ పదవిని టిపిసిసి జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య కు కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లంపల్లి జానయ్య, నకరేకంటి సైదులు మాదిగ, మంద రఘువీర్ బిన్నీ,బూడిద విజయ్, తక్కలపల్లి సైదులు, కొండ భాస్కర్, వీరయ్య, మెండే వెంకన్న, పోలే రవి పాల్గొన్నారు.



# పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

**ప్రజాపక్షం/నల్లగొండ(శాలిగౌరారం):** జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు సరైన సమయంలో ఇవ్వకపోవడం తో వాళ్ళ బ్రతుకులు అమంగ్య గోచరంగా మారాయి. సరైన సమయంలో వేతనాలు అందకపోవడంతో కొంతమంది ఉద్యోగులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు విధితమే. మంగళవారం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మొలుగురి కృష్ణ పేర్కొంటూ గత కొన్ని సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నామని, పెరిగిన నిత్యవసర ధరలతో కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశకు,నిస్పృహ లోనై సగటున్న ప్రతి నెలకు ఇద్దరు చొప్పున గుండెపోటుతో మరణిస్తున్నారని తమ ఆవేదనను వ్యక్తం చేసారు.దాదాపు 1111 మందికి ఇప్పటివరకు సెప్టెంబర్ వేతనాలు రాకపోవడం విచారకరమని,తెలంగాణలో పెద్ద పండుగలైన బతుకమ్మ, విజయదశమికి సైతం వేతనాలందక పండుగ పూట పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని,దీపావళికి ఐనా పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

గత డిసెంబర్లో 28 రోజులపాటు సమ్మె చేసిన ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేదని, అయినా ప్రజా పాలన ప్రభుత్వం మాకు న్యాయం చేస్తుందని మేము నమ్మమని అన్నారు. సమ్మె కాలపు హామీలను అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించి, రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి,విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

## పోషణమాసం కార్యక్రమం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బ్రాహ్మణ వెల్లేంలా గ్రామ పంచాయతీ పరిధిలో పోషణ్ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మనం తీసుకునే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా ఆకుకూరలు, పాలు, పండ్లు, కూరగాయలు, పప్పుదినుసులు, గుడ్లు,ఉండేలా చూసుకోవడం వలన కార్బోహైడ్రేట్లు,ప్రోటీన్ లు,విటమిన్లు,ఖనిజా లావణలు అందుతాయి.కావున మనం తీసుకునే ఆహారంలో ఇవి ఉండేలా చూసుకోవాలి. అని తెలియజేశారు. ఈవెంట్‌లో భాగంగా అన్నప్రాసన, అక్షరాభ్యాసం, శ్రీమంతలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బ్రాహ్మణ వెళ్ళేంల హై స్కూల్ లో భేటీ బచావో, భేటీ పడవో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ సీడీపీఓ ఆగ అస్ర అంజూమ్, సూపెర్వైసర్ సరిత, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సార్, ఎం ఎస్ కె శ్రీదేవి, ప్రదం ఎన్‌జిఓ అరుణ,హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ మౌనిక, శంకరమ్మ, సుకన్య, రేణుక,గర్భిణీలు,బాలింతలు,ప్రీ స్కూల్ పిల్లల తల్లి దండ్రులు,అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు.

## డాక్టర్ మారం వెంకటరమణారెడ్డికి 2025 రాస్త్ ఫెలోషిప్ అవార్డు



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్ విభాగం సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి వ్యవసాయ,అనుబంధ మార్కెట్ల,సాంప్రదాయక సంతలపై పరిశోధనలకు గాను వెస్ట్రన్ గాడ్స్ రిసర్చ్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు 2025 రాస్త్ ఫలోషిప్ అవార్డును అందుకున్నారు. మారం వెంకట రమణారెడ్డి తన పిహెచ్‌డి నుండి సాంప్రదాయక మార్కెట్లపై విస్తృతమైన పరిశోధనలు చేస్తూ ఆ రంగంలో రైతులకు, చిరు వ్యాపారులకు సహాయకారిగా తన పరిశోధన ఫలాలు నిలవడం సంతోషకరమని ఈఅవార్డు ద్వారా అందుకు తగిన గుర్తింపు లభించడం ఆనంద దాయకమని వెంకటరమణారెడ్డి తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈసందర్భంగా ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి,కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## చేనేత కళాకారుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాష్ట్రంలో చేనేత కళాకారులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఆరోపించారు. బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కళాకారులకు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 33 కోట్ల రుణమాఫీ చేస్తూ నిధులు విడుదల చేశారని ఈరోజు వరకు ఏ ఒక్క చేనేత కళాకారుని కి రుణమాఫీ జరగకపో వడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం జిల్లా ఉపాధ్యక్షులు పకీర్ మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,పున్న రవీందర్,భీపంగి జగ్జీవన్,పిన్నింటి నరేందర్ రెడ్డి, బోగారి అనిల్ కుమార్,తిరందాసు కనకయ్య, కటకం శ్రీధర్,మండల వెంకన్న పాల్గొన్నారు.





## 18న బిసి బంద్ విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/కోదాడ:** స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సిలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలంటు ఈనెల 18న రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని బి.సి సంక్షేమ సంఘం కోదాడ నియోజవర్గ అధ్యక్షులు ఇనుగూర్తి వెంకటరమణాచారి, బి.సి విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్‌లు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లడుతూ బి.సిలు ఐక్యంగా రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు కొక్కు వీరయ్య, వేట శివాజీ, బత్తుల రాంబాబు, వాడపల్లి నరేష్, సతీష్‌ముదిరాజ్, వీరేంద్ర్గగౌడ్, నరేష్‌చారి, శ్రీకాంత్‌వర్మ, నవీన్‌నాయుడు, మహేష్‌నేతలు పాల్గొన్నారు.



## సదర్ సమ్మేళనానికి మంత్రికి ఆహ్వానం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఈ నెల 25న నల్లగొండ లోని ఎన్‌జి కళాశాల మైదానంలో జరిగే సదర్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని మంగళవారం జిల్లా అఖిల భారత యాదవ సంఘం నేతలు స్వయంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ సమ్మేళనం పోస్టర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు.మంత్రిని ఆహ్వానించిన వారిలో జిల్లా అధ్యక్షుడు ఏడు కొండలు,మాజీ కౌన్సిలర్ అల్లి సుభాష్ యాదవ్, గుండెబోయిన వెంకన్న యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్,గంగుల చందు వంశీ యాదవ్,బెల్లి నాగరాజు యాదవ్,చిన బోయిన వెంకన్న యాదవ్,శివ,వంశీ,లింగయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ఒబిసిలకు కేటాయించాలి



**ప్రజా పక్షం/నలగొండ టౌన్ :** జిల్లాలో అనేక శతాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న ఓబిసిలకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి,జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ కోరారు.కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవిని ఓబీసీలకు ఇవ్వాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలో ఏఐసీసీ మాజీ సెక్రటరీ బి శ్వరంజన్ మహంతి కీ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో అనేక శతాబ్దాలు గా కాంగ్రెస్ పార్టీలో ఓ.బి.సి.లకు సరియైన ప్రాతినిథ్యం ఇవ్వడం లేదని, ఎంఎల్‌ఎ,ఎంపి,టికెట్స్ ఓబిసిలకు ఏనాడు కేటాయించలేదని తెలిపారు. జిల్లాలోని ఓబిసి,ల కు జిల్లా డిడిసిప్రసిడెంట్ పదవిని కేటాయించాలని కోరారు.

## డిసిసి ప్రెసిడెంట్ కోసం అభిప్రాయ సేకరణ..

**ప్రజాపక్షం/నందికొండ:** స్థానిక ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విజయ విహార్ అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫ్లోర్ లీడర్లు, ముఖ్య కార్యకర్తల తో కలిసి డి సి సి ప్రెసిడెంట్ కోసం ఎమ్మెల్యే అభిప్రాయ సేకరణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులతో పాటు నియోజకవర్గ స్థాయిలో ఉన్న ముఖ్య నాయకులు హాజరయి డిసిసి ప్రెసిడెంట్ గా ఎవరిని ఎన్నుకోవాలి అనే అంశంపై చర్చించారు. అందుకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకు ల ఫోన్ నెంబర్లను తీసుకొని వారిని వ్యక్తిగతంగా సంప్రదించి అభిప్రాయ సేకరణ చేయనున్నారు.ఆ తర్వాత వారి వారి అభిప్రాయ సేకరణ ద్వారా లభించిన వివరాలతో డిసిసి ప్రెసిడెంట్ ను ఎన్నుకునే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్.మాజీ జెడ్పిటిసి కర్ణాటక లింగారెడ్డి పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

**-కరోనా సమయంలోనూ ప్రజల మధ్యే ఉన్న**
**-ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఖమ్మంలో మంగళవారం ఖమ్మం నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమంలో ఖమ్మం నియోజక వర్గ నాయకులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం కృషి చేయాలన్నారు. దివంగత నేత మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో మూడుసార్లు ఎంఎల్ఏగా గెలిచారని ఆయనతో నాకు వ్యక్తిగత సంబంధం ఉందని ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. గత కార్పోరేషన్ ఎన్నికల్లో కరోనా వచ్చి అందరూ భయపడుతుంటే గోపీనాథ్ తన కార్యకర్తలతో ఖమ్మం వచ్చి ఖమ్మం కార్పోరేషన్ గెలుపులో ప్రధాన పాత్ర పోషించారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనం కష్టపడి పనిచేసి సునీతను గెలిపించి గోపీనాథ్ రుణం తీర్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దొంగ హామీలు ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. అభివృద్ధికి చిరునామాగా తెలంగాణను కేసిఆర్ తీర్చిదిద్దారన్నారు. సీతారామ ప్రాజెక్టుతో ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలన్నదే కేసిఆర్ లక్ష్యమన్నారు. కరోనా సమయంలో కూడా తాను ప్రజల మధ్యనే ఉన్నానని అజయ్‌కుమార్ తెలిపారు. గడప గడపకు తిరిగి నిత్యావసర వస్తువులను అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. ఆరోగ్యం బాగాలేక విశ్రాంతి తీసుకుంటున్నట్లు మరో మూడు నెలల్లో ప్రజల మధ్య ఉంటూ వాడ వాడల తిరుగుతానని అజయ్‌కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఆర్‌జెసి కృష్ణ, సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, రఘునాథ పాలెం అధ్యక్షులు వీరునాయక్,కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో జిఒ 14 మాయ

**-నిబంధనలకు విరుద్ధంగా 14 జీవో పేర్లు**
**-అర్హత ఉన్నవారికి దక్కని చోటు**
**-జిల్లా కలెక్టర్ విచారణ చేపడితే వాస్తవాలు బయటికి**




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో 14 జీవో అడ్డగోలు నియామకాలు జరిగాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఎవరు నచ్చితే వారిని 14 జీవోలో పెట్టుకోవడం ఇప్పుడు వైరాలో ఒక సాంప్రదాయంగా మారింది. ఎన్నో సంవత్సరాల నుంచి చేస్తున్న వారికి 14 జీవోలో చోటు లేదు కాని ఇటీవల కాలంలో వైరా మున్సిపాలిటీలో ఏర్పడిన తర్వాత చేరిన కొత్తవారికి కాసుల వర్షం కురిపించిన వారికి 14 జీవోలో చేర్చారు అనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. వైరా మున్సిపాలిటీలో పని చేయకుండా పక్క మండలాల్లో వేరే ప్రాంతాల్లో నుండి వచ్చిన వారికి సైతం 14 జీవోలో స్థానం కల్పించారు. కాని సోమవారం పంచాయతీ నుండి పనిచేసిన వారికి 14 జీవోలో స్థానం లేదు. డబ్బు కొట్టు, 14 జీవో నిబంధనలు ఏమిటి? నిబంధనలోని అంశాలు ఏమిటి? 14 జీవోలో ఏమి ఉంది. ఆ నిబంధనలో అమలు అయ్యాయా అనేది ఒక్కసారి ఆలోచిస్తే వైరా మున్సిపాలిటీలో జరిగిన 14 జీవో మాయాజాలం బయటకు వస్తుంది. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని వైరా మున్సిపాలిటీలో 14 జీవోలో ఎవరెవరు ఉన్నారు. అర్హులు ఉన్నారా అనర్హులు ఉన్నారా అనేది ఒక్కసారి దృష్టి సారిస్తే జరిగిన దందా బయటకు వస్తుంది. అర్హత ఉన్నవారిని కాకుండా అర్హత లేని వారిని 14 జీవోలో ఏ విధంగా జాయిన్ చేసుకున్నారు. జాయిన్ కావడానికి ఎంత డబ్బులు మట్టు చెప్పారు. అనేది కూడా ఇప్పుడు తెలియాల్సి ఉంది. అసలు 14జీవోలో ఎవరెవరి ప్రమేయం కొనసాగింది. స్థానికంగా ఉండే కార్మికులను 14 జీవోలో ఎందుకు చేర్పించలేదు. ఇతర మండలాల వారిని ఎలా 14 జీవోలో నిబంధనలకు విరుద్ధంగా పక్కదారిలో పేర్లు చేర్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 14జీవో నిబందనల ప్రకారం మున్సిపాలిటీలో కొంతమంది నిబంధనలు తుంగలోకి తొక్కి విధుల్లో జాయిన్ అయ్యి వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. 14 జీవోలో ఉన్న వారిలో అర్హులు ఎంతమంది ఉన్నారు. ఎంతమంది అర్హత ఉండి కూడా చేర్చని ఉన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైరా మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న వారికి కనీసం జీతం పెంచిన సందర్భాలు కూడా లేవు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వైరా మున్సిపాలిటీలోని 14 జీవోపై దృష్టి సారించి నిబంధనల ప్రకారం ఎంతమంది ఉన్నారు నిబంధనలకు విరుద్ధంగా అనర్హులు ఎంతమంది ఉన్నారో ఒక్కసారి విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయని ప్రజలు కోరుతున్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో రైతు సదస్సు

**పాల్గొన్న శాస్త్రవేత్తలు, విద్యార్థులు**






**ప్రజాపక్షం/వైరా:** కృషి విజ్ఞాన కేంద్రం వైరా నందు వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట విద్యార్థుల ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్‌కుమార్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.రుక్మిణిదేవి, కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి.సుచరితాదేవి, వైరా డివిజన్ సహాయ సంచాలకులు కరుణశ్రీ, వ్యవసాయ కళబూశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు కృష్ణతేజ, శిరీష, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వి.చైతన్య, డాక్టర్ టి.పావని, ఫణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జె.హేమంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ పంటల్లో ఆశిస్తున్న చీడపీడలు వాటిలో పాటించాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వివరించడం జరిగింది. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.రుక్మిణిదేవి మాట్లాడుతూ పత్తి, వరి తర్వాత రెండో పంటగా అపరాల సాగు, పరిశోధన స్థానంలో అందుబాటులో ఉన్న వివిధ వంగడాల గురించి రైతాంగానికి సలహా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి.సుచరితదేవి మాట్లాడుతూ కెవికె ద్వారా రైతాంగానికి అందుతున్న నూతన సాంకేతిక వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ యూనివర్శిటీ నుంచి విడుదలవుతున్న కొత్త వంగడాలు, పంటను కాల్చకుండా వ్యవసాయ వ్యర్థాలను నేలలో కలియదున్నేలా చూసుకొని భూమి యొక్క సారాన్ని పెంపొందించుకోవాలని వివరించడం జరిగింది. వైరా వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు కరుణశ్రీ మాట్లాడుతూ ప్రస్తుతం వరి, మిరప పంటలో ఆశిస్తున్న చీడపీడలు వాటి సస్యరక్షణ రైతులు అధిక మొత్తంలో వాడుతున్న యూరియా వాడకాన్ని తగ్గించడం, ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం విద్యార్థిని, విద్యార్థులు, వివిధ గ్రామాల్లో వారు నేర్చుకున్న అనుభవాలు, కెవికె ద్వారా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల మేనేజర్లు, వ్యవసాయ విద్యార్థిని, విద్యార్థులు, శాస్త్రవేత్తలు, రైతు సోదరులు పాల్గొన్నారు.



# జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నార్కెట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యెల్లందుల నవీన్ కుమారుడి మొదటి జన్మదినం సందర్భంగా చిన్నారికి కేకు తినిపించి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, కాంగ్రెస్ మండలం పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు జెర్రిపోతుల భరత్, నేతగాని కృష్ణ,శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ పరిజ్ఞానంపై ఉపాధ్యాయులకు శిక్షణ




**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ సేఫ్టీ అండ్ యాంటీ ట్రాఫి కింగ్ అనే కార్యక్రమంపై ఉపాధ్యాయులకు ఈనెల 14, 15 శిక్షణ తరగతులను మండల విద్యాధికారి ఎం.డి సలీంషరీఫ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ వారు సైబర్ నేరాలపై, ఆలైన్లు మోసాలు, విద్యార్థుల అక్రమ రవాణ, బాలకార్మిక వ్యస్థపై శిక్షణ ఇవ్వానున్నట్లు తెలిపారు. ఇచార్జి హెచ్ం డి.మార్కండేయ, ప్రజాక్టు మేనేజర్ వై.చంద్రయ్య, రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 18న రాష్ట్రబంద్‌ను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బిసిల హక్కు 42 శాతం రిజర్వేషన్లకై జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 18న జరిపే రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర నేత లింగయ్య యాదవ్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరాల సాయి, ఉప్పుల మధుసూదన్ యాదవ్, బయ్యా రాజేష్, అఖిలేష్ యాదవ్, నరేష్, గణేష్, యశ్వంత్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి కోసం అభిప్రాయ సేకరణ



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం తిరుమలాయపాలెం మండల కాంగ్రె స్ నాయకులు అభిప్రాయ సేకరణకు మం త్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యక్తిగత సహా యకులు దయాకర్‌రెడ్డి సూచనల మేరకు ఖమ్మం రూరల్ మండ లం రెడ్డిపల్లి అమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అభిప్రాయ సేకరణకు హాజరయ్యారు. తిరుమ లాయపాలెం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా రామకృష్ణ, మాజీ జెడ్పి టిసి మండల అధ్యక్షులు జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాస్, మందడి ఇజ్రాయిల్, మాజీ ఎంపిపి కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, ఓరా వెంకటేశ్వర్లు, తాడబోయిన కృష్ణ, పోట్ల కిరణ్, జడల నగేష్‌గౌడ్ తదితరుల హాజరై ఏఐసిసి ఇన్‌చార్జి మహేంద్ర జినిని కలిసి అభిప్రాయ సేకరణ విడివిడిగా అందించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రేసులో ఎవరున్నారో ఏఐసిసి నిర్ణయం తీసుకుంటారని మండల కాంగ్రెస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పోలీస్‌స్టేషన్‌లో పెళ్లి జంటపై, హెడ్‌కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన వ్యక్తుల రిమాండ్

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలా యపాలెం పోలీస్‌స్టేషన్‌లో ప్రేమ వివాహం చేసుకున్న పెళ్లి జంట పై విధుల్లో ఉన్న హెడ్ కాని స్టేబుల్‌పై దాడికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు కూసు మంచి సిఐ సంజీవ్, స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోల్‌తండాకు చెందిన కీర్తన డోర్నకల్ మండలం మన్నెగూడెం తండాకు చెందిన ఆంగోత్ నవీన్ ఇరువురు ఇష్టంతో ప్రేమ వివాహం చేసుకోగా కీర్తన కుటుంబసభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కీర్తన కన్పించటం లేదని ఫిర్యాదు చేయగా ఎస్సై కూచిపూడి జగదీస్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా నవీన్ వద్ద ఉందని తెలిసి ఇద్దరిని పోలీస్‌స్టేషన్‌కు పిలించగా ఇరువురు పెళ్లి జంట మేము మేజర్లమని మాకు రక్షణ కల్పించాలని కోరగా పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో అక్కడే ఉన్న కీర్తన కుటుంబ సభ్యులు నవీన్ కుటుంబసభ్యులు ఘర్షణ పడగా పోలీస్‌స్టేషన్‌లో ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. పెళ్లి జంటపై, హెడ్ కానిస్టేబుల్‌పై దాడి చేసి